


www.prajapaksham.in
# ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
బుధవారం | 03 | జూన్ | 2026


## సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా
# రాష్ట్రంలో ప్రజా పాలన





-1.15 కోట్ల కుటుంబాలకు ఇందిరమ్మ జీవిత బీమా
-కాంగ్రెస్ పాలనలో ఖమ్మం అభివృద్ధి
-తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో భట్టి విక్రమార్క

ప్రజాపక్షం/ ఖమ్మం : సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయం అనే మూడు ప్రధాన లక్ష్యాలతో తెలంగాణను దేశంలో అగ్రగామిగా నిలిపేవిధంగా రాష్ట్రంలో పాలన సాగుతుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎందరో త్యాగాలు చేశారని వారంద రికీ ఈ సందర్భంగా నివాళులర్పిస్తూ

మిగతా 2లో..

## ప్రజా సంక్షేమం,
# సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం





- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం : ప్రజాసక్షేమం, సమగ్రాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, జౌళి శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రగతిమైధానంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ అంకిత్, ఎస్‌పి రోహిత్ రాజ్‌తో కలిసి మంత్రి తుమ్మల అమర వీరులకు ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీస్ గౌరవ

మిగతా 2లో..

# మేమంతా ఐక్యంగా ఉన్నాం..



-మాకెవరు ప్రధాన ప్రత్యర్థులు కాలేరు
-బిజెపిది రైతు వ్యతిరేక విధానం
-మీడియా చిట్‌చాట్‌లో
ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క

ప్రజాపక్షం/ ఖమ్మం : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీలో నాయకత్వం మార్పు లేదని కాంగ్రెస్ పార్టీ మంత్రి వర్గం కలిసి రాష్ట్ర అభ్యున్నతికి కృషి చేస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క తెలిపారు. ప్రస్తుత మంత్రి వర్గం అద్భుతంగా తెలంగాణ అభివృద్ధి కోసం కృషి చేస్తుంది. మార్పులకు అవకాశమే లేదన్నారు. మంగళవారం స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో మీడియాతో జరిగిన చిట్‌చాట్‌లో భట్టివిక్రమార్క పలు ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ అత్యద్భుతంగా ఉందని ప్రతి నెల రాజీవ్ ఆరోగ్యశ్రీకి రూ. 150 కోట్లు చెల్లిస్తున్నామని, రూ. 10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ కవర్ అవుతుందని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల్లో పడకలు కూడా పెంచుతున్నామని ఆయన తెలిపారు. సర్ తో రాష్ట్రంలో ఓట్లు గల్లంతయ్యే ప్రమాదం ఉందని, ప్రతి ఒక్కరూ తమ ఓటును కాపాడుకోవాలని మీడియా సైతం ఓట్ల గల్లంతుపై దృష్టిసారిం చాలన్నారు. జర్నలిస్టులకు ఇండ్లు ఇవ్వాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉందని త్వరలోనే కార్యరూపం దాలుస్తుందన్నారు. రైతులకు విద్యుత్ మీటర్లు ఏర్పాటు చేస్తారన్న ప్రచారానికి సంబంధించి విక్రమార్క స్పందిస్తూ ఉచిత కరెంటు ఇస్తాం, మీటర్లు పెట్టమని ముఖ్యమంత్రి చేసిన ప్రకటనపై ప్రత్యర్థులు మాట్లాడకపోవడమే మా పని తనానికి నిదర్శనమన్నారు. ఇందిరమ్మ జీవిత బీమా పథకం చాలా ప్రయోజనకారిగా ఉంటుందన్నారు. బిజెపి నేతలు బండి సంజయ్, కిషన్‌రెడ్డి ముందు ధాన్యం కొనుగోలుపై మాట్లాడాలని ఆయన సూచించారు. రాష్ట్రంలో ఉత్పత్తి అయిన ధాన్యాన్ని కొనుగోలు చేసిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శిస్తే మంచిదని ఆయన అన్నారు. బిజెపిది రైతు వ్యతిరేక ప్రభుత్వమని అంబానీ, అదానీలు గోదాములు కట్టుకునేందుకు అనుమతులు ఇచ్చిందని ఆయన ఆరోపించారు. పని చేసే పార్టీలకు ప్రచారం అవసరం లేదని పని చేయడమే తమ లక్ష్యమన్నారు. 2028 శాసనసభ ఎన్నికల నాటికి రాష్ట్రంలో మాకు అసలు ప్రధాన ప్రత్యర్థులే ఉండరన్నారుజిల్లా పరిషత్ ఎన్నికలపై నిర్ణయం తీసుకుంటామని, భవిష్యత్తులో ఏ ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ ఇదే తీరులో విజయాలు సాధిస్తుందన్నారు.

## ప్రజా పోరాటాలే చౌదరికి సరైన నివాళి

-10న కలెక్టరేట్ ముట్టడి
-టివి చౌదరి వర్ధంతి సభలో బాగం

2లో




## అమరుల ఆశయసాధన కోసం ఉద్యమిద్దాం




- ప్రజా సంక్షేమం హక్కుల పరిరక్షణ కోసమే సిపిఐ నిరంతర పోరాటం
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా
- సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

సెంటర్‌స్ప్రెడ్

# సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్రంలోప్రజా పాలన

(మొదటిపేజీ తరువాయి)

వారి ఆశయ సాధన కోసం ఈ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. తెలంగాణరాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మంగళవారం స్థానిక పెవిలియన్ మైదానం వద్ద అమరవీరుల స్తూపానికి కలెక్టర్ దివాకర టిఎస్‌తో కలిసి నివాళులర్పించారు. పోలీస్ గౌరవ వందనం స్వీకరించిన అనంతరం భట్టి విక్రమార్క జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి పౌరునికి సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని ఆయన తెలిపారు. ప్రస్తుతం 200 బిలియన్ అమెరికన్ డాలర్లుగాఉన్న తెలంగాణ ఆర్థిక వ్యవస్థ 20234 నాటికి ఒక ట్రిలియన్ అమెరికన్ డాలర్లకు 2047 నాటికి మూడు ట్రిలియన్ అమెరికన్ డాలర్లకు పెంచేవిధంగా ఈ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాష్ట్రంలోని 1.15 కోట్ల కుటుంబాలకు ఐదు లక్షల చొప్పున జీవిత బీమా పొందేవిధంగా ఇందిరమ్మ జీవిత బీమా పథకాన్ని నూతనంగా అమలు చేస్తున్నామన్నారు. కుటుంబ పోషకుడు మరణించిన సమయంలో కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమన్నారు. ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అల్పాహార పథకాన్ని అమలు చేయనున్నామని ఖమ్మం జిల్లాలో 1187 ప్రభుత్వ పాఠశాలల్లో 61065 మంది విద్యార్థులకు అల్పాహారం అందిస్తామని ఆయన తెలిపారు. 6,300 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనంతో పాటు అల్పాహారం కూడా అందిస్తామన్నారు. అభయ హస్తం కార్యక్రమం క్రింద జిల్లాలో 59,448 కొత్త రేషన్ కార్డులు జారీ చేయడంతో పాటు 201163 మంది కొత్త లబ్దిదారులకు రేషన్‌కార్డులు అందిస్తామన్నారు. ప్రస్తుతం రేషన్‌కార్డుల ద్వారా సన్న బియ్యం పథకాన్ని అమలు చేస్తున్నామని విక్రమార్క తెలిపారు. గ్యాస్ సిలెండర్లపై రూ. 500 సబ్సిడీ అందించామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ద్వారా ఇప్పటికే రూ. 303.55 కోట్ల మేర ఖర్చు చేశామని ఆయన తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద జిల్లాలో 16243 మంజూరు కాగా రూ.441 కోట్లు జమ చేశామన్నారు. 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగిస్తున్న 2.50 లక్షలకు పైగా కుటుంబాలకు ఉచిత విద్యుత్‌ను అందిస్తున్నామని భట్టి తెలిపారు.

రాష్ట్ర వ్యాప్తంగా 8వేల స్వశక్తి భవనాలు నిర్మిస్తున్నామని ఖమ్మంజిల్లాలో 458 భవనాలు నిర్మాణ పనులు కొనసాగుతున్నాయన్నారు. జిల్లాలో విద్యుత్,సాగునీరు, వ్యవసాయం, విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధి, మహిళా సాధికారత, పట్టణాభివృద్ధి, పర్యాటక రంగాల కోసం వేల కోట్లు ఖర్చు చేస్తూ ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పులు తీసుకువస్తున్నామన్నారు.సీతారామ ప్రాజెక్టు ద్వారా వైరా ప్రాజెక్టుకు అనుసంధానం చేసి సాగునీటి కొరతను తీర్చనున్నామన్నారు. త్వరలో యాతాలకుంట టన్నెల్‌ను కూడా పూర్తి చేస్తామని అదేవిధంగా రూ. 630 కోట్లతో వైరా నదిపై నిర్మించే జవహర్ ఎత్తిపోతల పథకం ద్వారా 33వేల ఎకరాలకు సాగునీటిని అందిస్తామన్నారు. ఖమ్మం మార్కెట్‌ను ఆధునీకరిస్తున్నామని భట్టి విక్రమార్క తెలిపారు. ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణకు ప్రాధాన్యతనిస్తున్నామని ఆయన తెలిపారు. నగరాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నామని కాంగ్రెస్ పాలనలోనే నగరం అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు. అనంతరం వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన శకటాల ప్రదర్శనను ఉప ముఖ్యమంత్రి తిలకించారు. వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సిపి సునీల్ దత్, అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, డిఎఫ్‌వో అనూజ్ అగర్వాల్, పువ్వాళ్ల దుర్గాప్రసాద్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం, సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ ప్రజాపాలనప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ సేవల సరళీకరణ, మహి ళా సాదికారత, ఉపాధి అవకాశాల కల్పనకు ప్రాధాన్యనిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో రైతు భరోసా, రైతు బీమా, రుణమాఫీ, వ్యవసాయ యాంత్రీకరణ పథకాల ద్వారా వేలాది మంది రైతులకు లబ్ది పొందారన్నారు. ఆయిల్‌ఫామ్, కోకో సాగుతో జిల్లా రాష్ట్రంలోనే అగ్రస్థానంలో ఉందన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకం, సీతమ్మసాగర్ ప్రాజెక్టు, రహదారుల నిర్మాణం, కొత్తగూడెం వినామాశ్రయం, పాండురంగాపురంసారపాక రైల్వే లైన్ వం టి కీలక మౌళిక వసతుల ప్రాజెక్టులపై ప్రభుత్వం దృష్టి సారించిందని మంత్రి తెలిపారు. విద్యా రంగంలో ఐడి బోధన, అల్పాహారం పథకం, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెషిడెన్షియల్ పాఠశాలలు, ఎర్త్ సైన్స్ యూనివర్సిటి వంటి కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపా రు. ఆరోగ్య రంగంలో రాజీవ్ ఆరోగ్యశ్రీ, డయాగ్నస్టిక్ హబ్, ఆరోగ్య మహిళ, హెచ్‌పివి టీకా కార్యక్రమాల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని మంత్రి చెప్పారు. పౌర సరఫరాల శాఖ ద్వారా సన్నబియ్యం పంపిణీ, ధాన్యం కొనుగోళ్లు, రైతులకు బోనస్ చెల్లింపులు చేపట్టినట్లు తెలిపారు. గృహజ్యోతి, మహాలక్ష్మీ ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 లకే గ్యా స్ సిలెండర్, ఇంరిమ్మ అమృతం, చేయూత పింఛన్లు, ఇందిరమ్మ ఇండ్లు, షాబీముబారక్, కళ్యాణ లక్ష్మీ, ఉపకార వేతనాలు, స్వయం సహాయ సంఘాలకు బ్యాంకు లింకేజీ, మహిళా శక్తి పథకాల ద్వారా లక్షలాది మంది లబ్ది పొందుతున్నారన్నారు.

ఈ సందర్భంగా రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరీ పత్రాలు, రూ.501.06 కోట్ల బ్యాంక్ లింకేజీ రుణాల చెక్కు, రూ.59.53 లక్షల వ్యవసాయ యాంత్రీకరణ ఆర్థిక సహాయాన్ని మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలవగా, ఆయా సా ఖల ప్రగతి ప్రదర్శన స్టాళ్లు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, జిల్లా అటవీశాఖ అధికారి కృష్ణ గౌడ్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, డిఆర్‌ఓ పద్మావతి, కొత్తగూడం ఆర్డిఓ మధు, ప్రజాప్రతినిధులు, జిల్లా స్థాయి అధికారులు, వివిధ శా ఖల అధికారులు, సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు, రైతులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పోలీసు కమిషనర్ కార్యాలయంలో ఆవిర్భావ వేడుకలు

**ప్రజాపక్షం/ఖమ్మం క్రైం :** జిల్లా కేంద్రంలోని పోలీసు కమిషనర్ కార్యాలయం, పెరెడ్‌గ్రౌండ్‌లో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరిగాయి. సిపి కార్యాలయంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ భోజా రామానుజం, హెడ్‌క్వాటర్స్‌లో అడిషనల్ డిసిపి కుమారస్వామి వేర్వేరుగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోలీసు, మినిస్ట్రిరియల్ సిబ్బంది, హోంగార్డులు, జిల్లా ప్రజలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు



# ప్రజా పోరాటాలే చౌదరికి సరైన నివాళి



**ప్రజాపక్షం/ ఖమ్మం :** ప్రజా ఉద్యమ నిర్మాణం, పోరాటాలే అమరులకు సరైన నివాళి అని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. సుదీర్ఘకాలం కమ్యూనిస్టు పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శిగా, రైతు సంఘం రాష్ట్ర నేతగా టివి చౌదరి ప్రజా ఉద్యమాలకు నేతృత్వం వహించారని ఆయన తెలిపారు. సిపిఐ సీనియర్ నాయకులు టివి చౌదరి ఆరవ వర్ధంతి సభ మంగళవారం స్థానిక గిరి ప్రసాద్ భవన్‌లో జరిగింది. ఏనుగు గాంధీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో హేమంతరావు మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ కుటుంబం నుంచి వచ్చిన టివి చౌదరి యువజన ఉద్యమంలో పని చేశారని, ఖమ్మం తాలూకా కార్యదర్శిగా, జిల్లా కార్యదర్శిగా ఖమ్మం జిల్లా బలమైన కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణానికి ఆయన కృషి చేశారన్నారు. చౌదరి కార్యదర్శిగా ఉన్నప్పుడు సిపిఐ ఖమ్మం జిల్లాలో తొమ్మిదికి గాను నాలుగు శాసనసభ స్థానాలు, ఒక పార్లమెంట్ స్థానం గెలుపుతో పాటు రాజ్యసభ స్థానంతో అతిపెద్ద పార్టీగా నిలిచిందని హేమంతరావు తెలిపారు. చౌదరి పార్టీ, ప్రజా సంఘాల నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యతనిచ్చారని ఆయన తెలిపారు. కమ్యూనిస్టుల ఐక్యత పెరుగుతుందని పాలకుల విధానాల కారణంగా ప్రజా పోరాటాలు నిర్వర్తించాల్సిన అవసరం పెరుగుతుందన్నారు. సంపన్నుల సేవలో మునిగి తేలుతున్న మోడీ పాలనలో నిత్యావసర వస్తువుల ధరలకు రెక్కలొచ్చాయని సామాన్యులు బతకలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ధరల పెరుగుదల, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 10న రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్లను ముట్టడించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ వర్ధంతి సభలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి, రాష్ట్ర సమితి సభ్యులు ఎస్‌కె జానిమియా, మహిళా సమాఖ్య నాయకులు పోటు కళావతి, బత్తినేని నీరజ తదితరులు పాల్గొన్నారు.

**అమరవీరుల స్తూపం వద్ద ఘన నివాళి...**

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం పెవిలియన్ మైదానం వద్ద గల అమరవీరుల స్తూపం వద్ద పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో అనేక మంది ప్రాణ త్యాగాలు చేశారని వారి ఆశయాల సాధన కోసం పునరంకితం కావాలని కోరారు. అమరుల త్యాగాలతో తెలంగాణ రాష్ట్రం సిద్ధంచిన అమరుల కలలు కన్న తెలంగాణ మాత్రం సిద్దించలేదన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల విషయంలో తెలంగాణ ప్రజలను పాలకులు సంతృప్తి పర్చలేకపోతున్నారని సురేష్ తెలిపారు. తెలంగాణ అప్పుల తెలంగాణగా మారుతుందని ప్రజల సంక్షేమం విషయంలో పారదర్శకత లోపించిందన్నారు. స్వరాష్ట్రంలోనూ ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలు తప్పవని ఆయన తెలిపారు. ప్రజల పక్షాన నిలబడి తెలంగాణ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్‌కె జానిమియా, పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, పగడాల మల్లేష్, మేకల శ్రీనివాసరావు, యానాలి సాంబశివరెడ్డి, కౌన్సిలర్లు శ్రీనాథరెడ్డి, దండి శ్రీజ, జిల్లా కౌన్సిల్ సభ్యులు తాటి నిర్మల, బోడా వీరన్న, జ్వాలా నర్సింహారావు, నాయకులు మందా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్.. నోరు అదుపులో పెట్టుకో...

**-పిచ్చి మాటలు మాట్లాడితే సహించేది లేదు**

**-కాంగ్రెస్ పార్టీని విమర్శించే స్థాయి నీకు లేదు**

**-వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్**



**ప్రజాపక్షం/వైరా:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పనవ్‌కళ్యాన్ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీని జనం ఆదరించడం లేదని గమనించి తెలంగాణ రాష్ట్రంలో ప్రశాంతంగా పరిపాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ప్రాంతీయ వాదనలతో అలజడి సృష్టించాలని దేశ ప్రధానమంత్రి నరేంద్రమడోఈ, హోంమంత్రి అమీషాలు వ్రాసిచ్చిన స్క్రిప్టును చదివినంత మాత్రాన తెలంగాణ ప్రజలు పవన్‌కళ్యాన్‌ను నమ్మరని వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోస్ పేర్కొన్నారు. కొన్ని దశాబ్దాల ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను తీర్చిన ఘనత సోనియాగాంధికి దక్కుతుందని తెలంగాణ ప్రజలు జూన్2న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు జరుపుకుంటున్న నేపద్యంలో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా ఉన్న పవన్‌కళ్యాన్ పిచ్చి పుట్టి ఇక్కడ ప్రజలు సమస్యలతో సతమతమవుతున్నారని నెపంతో బిజెపి పవన్‌కళ్యాన్‌నే హీరోగా భావించి నరేంద్రమోడీ అమీషా డైరెక్షన్‌లో కాంగ్రెస్‌ను ముక్తభారత్‌లో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి రానివ్వకుండా ప్రయత్నం చేద్దామనే ఉద్దేశ్యంతో ఇటువంటి నాటకాలకు తెరలేపుతున్నారని, కాంగ్రెస్ పార్టీని విమర్శించే స్థాయి నీది కాదని, తెలంగాణ ప్రజలు అంత పిచ్చి వారు కాదని అన్ని గమనించి సరైన సమయంలో మంచి బుద్ది చెబుతారని ఆయన ఆకాంక్షించారు. పవన్‌కళ్యాన్‌కు నిజంగా ప్రేమ ఉంటే దక్షిణాధి రాష్ట్రాలపై కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న పక్షపాత ధోరణిపై పోరాడి దక్షిణాది రాష్ట్రాలకు రావాల్సిన అన్ని ఆర్థిక వనరులను ప్రత్యేకంగా తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన నిధుల వాటాపై మాట్లాడాలని ప్రజలు అన్ని గమనిస్తున్రానని, పిచ్చిపిచ్చిగా అరుపులు కేకలు వేసి ఊగిపోతే తెలంగాణ ప్రజలు నమ్మరని ఆయన పేర్కొన్నారు.

# పోలీసు పరేడ్‌గ్రౌండ్స్‌లో రాష్ట్ర అవతరణ వేడుకలు

**ప్రజాపక్షం/ఖమ్మం క్రైం :** పోలీసు పరేడ్ గ్రౌండ్స్‌లో మంగళవారం నిర్వహించిన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ముఖ్య అతిధిగా హాజరుకాగా ఆయనకు జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, పోలీసు కమిషనర్ సునిల్‌దత్ స్వాగతం పలికారు. అనంతరం పోలీసు కవాత్ నుంచి గౌరవ వందనం స్వికరించిన ఉపముఖ్యమంత్రి జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రజలనుద్దేశించి ప్రసంగించారు.





# పోలీస్‌స్టేషన్‌లలో ఆవిర్భావ వేడుకలు

**ప్రజాపక్షం/ఖమ్మం క్రైం :** జిల్లా కేంద్రంలోని పట్టణ ఏసిపి కార్యాలయంతో పాటు వివిధ పోలీస్‌స్టేషన్‌లో స్టేషన్ హౌస్‌ఆఫీసర్లు జాతీయ జెండాను ఆవిష్కరించి రాష్ట్రఅవతరణ వేడుకలు నిర్వహించారు. ఏసిపి కార్యాలయంలో రమణమూర్తి జాతీయ జెండాను ఆవిష్కరించగా వన్‌టౌన్, టూటౌన్, త్రీటౌన్, ఖానాపురంహవేలీ, ట్రాఫిక్, సిసిఎస్ పోలీసు స్టేషన్లలో ఎస్‌హెచ్‌ఓలు కరుణాకర్, బాలకృష్ణ, మోహన్‌బాబు, భానుప్రకాశ్, సత్యనారాయణ, సర్వర్‌లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రజలకు, సిబ్బందికి అభినందనలు తెలియజేశారు.

# నిబద్ధత గల నాయకుడు టివి చౌదరి



ప్రజాపక్షం/కొణిజర్ల : సిపిఐ సీనియర్ నాయకులు టివిచౌదరి క్రమశిక్షణ, నిబద్దత గల నాయకుడని సిపిఐ జిల్లా నాయకులు యర్రా బాబు, దొండపాటి రమేష్ అన్నారు. టివిచౌదరి 6వ వర్థంతి కార్యక్రమాన్ని కొణిజర్ల, తనికెళ్ల సిపిఐ కార్యాయలయాల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు సుధీర్ఘ కాలం జిల్లా

### సిపిఐ నాయకులు యర్రాబాబు, దొండపాటి

పార్టీ కార్యదర్శిగా పనిచేసి పార్టీని అభివృద్ధిపథంలో నడిపిన వ్యక్తి అని కొనియాడారు. అనేక ఉద్యమాల్లో ప్రత్యక్షంగా పాల్గొని ప్రజలను చైతన్యవంతులను చేసిన ఘనత ఆయనదని అన్నారు. ఒకదశలో జిల్లాలో నాలుగు అసెంబ్లీ స్థానాలు గెలిపించుకోవడంలో కీలకపాత్ర పోషించాడని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు పివిరావు, కౌన్సిల్ సభ్యులు స్వర్ణ రమేష్, మండల కార్యవర్గ సభ్యులు తోటపల్లి సీతారాములు, తనికెళ్ల గ్రామశాఖ కార్యదర్శి యాసా వెంకటేశ్వరరావు, తనికెళ్ల మాజీ సర్పంచ్ గడల సీతారామయ్య, తండు సోమయ్య, రాంబాబు, నాగులు, ప్రసాద్, ఆదిరెడ్డి రామారావు, గిరి, గోపయ్య, వరమ్మ, పిన్నింపుల్లయ్య, పెదమళ్ల రత్తమయ్య, కృష్ణబాబు, వెంకయ్య, రమేష్, వెంకన్న, లేడిబోయిన సైదులు, బాణోత్ రామయ్య, బెజవాడ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ



ప్రజాపక్షం/వైరాః వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు శాసనసభ్యులు మాలోతు రాందాస్‌నాయక్ వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో పచ్చిరొట్టె విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ సమీపిస్తున్న తరుణంలో ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని పెట్టుబడి ఖర్చులు తగ్గించుకునేందుకు భూసారాన్ని పెంచుకునేందుకు పచ్చిరొట్ట పంటల సాగు రైతుకు ఎంతో మేలు కలుగజేస్తాయని, రసాయనానికి ఎరువుల వాడకం తగ్గించుకోవచ్చని తెలియజేశారు. ఈ విత్తనాలను వైరా మండలంలోని వైరా, పూసలపాడు, పాలడుగు సొసైటీల ద్వారా గ్రామాల వారీగా విత్తనాలను కూపన్ పద్ధతిలో ఏఈవోల చేత రైతులకు అందజేస్తారని సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, వైరా వ్యవసాయ సంచాలకులు తుమ్మలపల్లి కరుణ, మండల వ్యవసాయ అధికారి మయాన మంజుఖాన్, వ్యవసాయ విస్తరణ అధికారి మేడా రాజేష్, కాంగ్రేస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి, ఏదునూరి సీతారాములు, జిల్లా కాంగ్రేస్ మెడికల్ అండ్ హెల్త్ అధ్యక్షులు డాక్టర్ మురళీకృష్ణ, ముళ్లపాటి సీతారాములు, దొడ్డా పుల్లయ్య, ఫణితి శ్రీను, దార్న రాజశేఖర్, రాంపూడి రోశయ్య, వీరంశెట్టి సీతారాములు, వైరా సొసైటీ సీఈవో రామకృష్ణ, సొసైటీ సిబ్బంది, రైతులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కార్యాలయంలో అవతరణ దినోత్సవం







ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : తెలం గాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్‌లో ఘనంగా నిర్వహించారు. మంగళవారం నిర్వహించిన వేడుకల్లో జాతీయ పతాకాన్ని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఎగురవేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ దశాబ్దాల ఆకాంక్ష నెరవేరిన రోజు అన్నారు. ఎందరో అమరుల పోరాట ఫలితంగా తెలంగాణ రాష్ట్రం సాధించుకోవడం జరిగిందన్నారు. సోనియా గాంధీ తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయం వల్లనే తెలంగాణ ప్రజల స్వప్నం నెరవేరిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌ఎ కొండబాల కోటేశ్వరరావు, సుడా ఛైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ఖాదర్‌బాబా, అనుబంధ సంఘాల అధ్యక్షులు కొత్తా సీతారాములు, సయ్యద్ గౌస్, మొక్కా శేఖర్ గౌడ్, బాలాజీ నాయక్, కాంగ్రెస్ కమిటీ సభ్యులు తుములూరి లక్ష్మి నర్సింహారావు, కిలారు అనిల్ కుమార్, కలవకుంట్ల గోపాల్, హరితారెడ్డి, మాజీ కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

**మంత్రి తుమ్మల క్యాంపు కార్యాలయంలో..**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు క్యాంపు కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. సుడా ఛైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్ వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో అమరవీరుల త్యాగాల ఫలితంగానే తెలంగాణ సిద్ధించిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రజల కోసం అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ఖాదర్‌బాబా, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, మాజీ ఎంఎల్‌సి బాలసాని లక్ష్మి నారాయణ, మాజీ కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

**టిడిపి కార్యాలయంలో...**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ డా॥ వాసిరెడ్డి రామనాథం జాతీయ జెండాను, పార్టీ జెండాను ఆవిష్కరించారు. అమర వీరుల చిత్ర పటాలకు నివాళులర్పించారు. ఎందరో అమరవీరుల త్యాగాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు, కేతినేని హరీష్, కరుణాకర్, వనమా వాసు, వడ్డెం విజయ్, గుత్తా సీతయ్య, మహిళా నాయకులు మేకల సత్యావతి, తాడిశెట్టి స్వాతి, మందపల్లి రజని, అనిత, లావణ్య, వెంకన్న, భాస్కర్‌రావు, రామారావు, నాగేశ్వరరావు, నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సన్‌రైజ్ సంస్థ ద్వారా సత్కారం



ప్రజాపక్షం/వైరాః వైరా మండలం పాలడుగు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు గత మార్చి నెలలోజరిగిన పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను సన్‌రైజ్ అభ్యుదయ సేవా సమితి వైరా వారి ఆధ్వర్యంలో అభినందించి మొదటి స్థానం సాధించిన జె.ఇందుకు రూ.5వేలు, రెండో స్థానం సాధించిన టి.సుహాసిని రూ.4వేలు, మూడో స్థానం సాధించిన ఎం.నవ్యకు రూ.3వేలు నగదు రూపంలో ప్రోత్సాహం అందించడం జరిగింది. ఈ సందర్భంగా కల్లూరు మండల పంచాయతీ అధికారి ఏనుగు సురేష్‌బాబు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువంటే పిల్లల మానసిక వికాసానికి దోహదం చేస్తుందని అన్నారు. మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను, ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాలు, ఉపాధ్యాయులు, పాలడుగు సర్పంచ్ నర్సింహారావు, కార్యదర్శి కిరణ్, సన్‌రైజ్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు మాలతిదాస్, సంస్థ ప్రతినిధి, బిజెపి ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు సుమన్ బాబు, శోభన్‌బాబు, పాఠశాల విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ జెండాల ఆవిష్కరణ




ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ : ఖమ్మంరూరల్ మండలం, ఏదులాపురంమున్సిపాలిటీలో తెలంగాణ ఆవిర్భవదినోత్సవంను మంగళవారం ఘనంగా నిర్వహించారు. రెవెన్యూ కార్యాలయంలో జాతీయ జెండాను తహశీల్దార్ వినయేందర్‌రెడ్డి, మండలపరిషత్ కార్యాలయంలో ఎంపిడీఓ రవికుమార్, మున్సిపాలిటీలో వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్ ఆవిష్కరించారు. అలాగే పలు ప్రభుత్వ కార్యాలయాలలో సంబంధిత ప్రజాప్రతినిధులు, అధికారులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాలలో కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు దండి రంగారావు, భాస్కర్, పూల్‌చంద్, ఎన్నికల డీటీ రవీందర్, ఆర్‌ఐలు జానీ, రవికాంత్,జీపీఓలు, ఎంపీఓ శ్రీదేవి, మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు బానోత్ కిషోర్, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలపై అవగాహన



ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ : ఖమ్మంరూరల్ మండలం లోని చింతపల్లి గ్రామంలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రైతులకు నకిలీ విత్తనాలపై మంగళవారం అవగాహణ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఓ ఉమా నాగేష్ మాట్లాడుతూ...నకిలీ విత్తనాలు కొనుగోలు చేసుకోవడం వలన దిగుబడులు తగ్గి రైతులు ఆర్థికంగా నష్టపోతారని అన్నారు. కావున తప్పనిసరిగా లైసెన్స్ కలిగిన డీలర్ల వద్ద నుంచే విత్తనాలను కొనుగోలు చేయాలని సూచించారు. అలాగే పంల అవశేషానాలు కాల్చకుండా అందులోనే కలియదున్నాలన్నారు. ఇలా చేయడం వలన భూసారం పెరిగి మంచి దిగుబడులు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆరెంపుల మరియమ్మ, పంచాయతీ కార్యదర్శి రవీందర్, ఏఈఓ వంశీ, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు





ప్రజాపక్షం/ రఘునాథపాలెం : మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు నిర్వహించారు. మంగళవారం మండల పరిధిలోని వేపకుంట్ల గ్రామ పంచాయతీలో అంగోత్ భద్ర సురేష్, లాలమ్మ, వీరబాబు ఇందిరమ్మ పథకంలో భాగంగా నిర్మించిన నూతన ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోట్లపల్లి రమాదేవి రాజా పాల్గొని లబ్దిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. గృహప్రవేశ సందర్భంగా ఆయా కుటుంబాలకు ఫ్యాన్లను బహూమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ అనిల్, ఉప సర్పంచ్ నేలాల అశ్వని గురవయ్య, మాజీ సర్పంచ్ దారా శ్యామ్, వార్డు సభ్యులు నవీన్, స్థానికులు, పంచాయతీ సిబ్బంది సందీప్ పాల్గొన్నారు. రేగులచలక గ్రామంలో ఇందిరమ్మ పథకంలో భాగంగా నిర్వహించిన ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో సర్పంచ్ యండపల్లి రమాదేవి సత్యం దంపతులు పాల్గొని నూతన వస్త్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ద్వారా లబ్ది చేకూరుస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నున్నా వెంకటేశ్వరరా వు, కోయచలక ఉప సర్పంచ్ మాధంశెట్టి హన్మంతరావు, పం చాయతీ కార్యదర్శి ఆదాం, కాంగ్రెస్ గ్రా మశాఖ అధ్యక్షులు యండపల్లి జగన్‌మోహన్‌రావు, వార్డు సభ్యులు యండపల్లి నర్సయ్య, పెరుమాళ్లపల్లి మాధవి, కొర్లపాటి భాగ్యమ్మ, పగిడిముక్కల వెంకటేశ్వర్లు, భూషయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. కోయచలక గ్రామంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో సర్పంచ్ బలుసుపాటి శేషయ్య, ఉప సర్పంచ్ మాధంశెట్టి హన్మంతరావు, కార్యదర్శి రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొని లబ్దిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెరుకూరి పూర్ణచందర్‌రావు, చెరుకూరి ముత్తయ్య, చెరుకూరి సీతారాములు, చెరుకూరి కృష్ణారావు, బలుసుపాటి వెంకటేశ్వర్లు, బలుసుపాటి ఏసు, మడుపు రామాచారి, అంగన్‌వాడీ టీచర్ వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

# ఘనంగా రాష్ట్ర అవతరణ వేడుకలు



ప్రజాపక్షం/చింతకాని : చింతకాని మండల వ్యాప్తంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బాబ్జీప్రసాద్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో చుంచు శ్రీనివాసరావు, నీటిపారుదలశాఖ కార్యాలయంలో డిఈ రాంప్రసాద్, చింతకాని , నాగులవంచ సహకార సంఘాల్లో అధ్యక్షులు కొండపల్లి శేఖర్‌రెడ్డి, నల్లమోతు శేషగిరిరావు, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై వీరేందర్, ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో డాక్టర్ ఆల్తాఫ్, గ్రామ పంచాయతీల్లో ఆయా సర్పంచ్‌లు, ఐకేపీ కార్యాలయంలో ఏపిఎం నాగపుల్లారావు, మత్కేపల్లి మార్కెట్ కార్యాలయంలో చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు జెండా ఆవిష్కరించారు.

## జిల్లా విద్యాధికారిగా వాసంతి



ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం : జిల్లా నూతన విద్యాశాఖాధికారిగా డి వసంతి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఏడి శంభు ప్రసాద్, సిబ్బంది ఆమెకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆమె కలెక్టర్ అంకిత్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా విద్యాప్రమాణాలు మరింతగా మెరుగుపడేందుకు, పాఠశాలల అభివృద్ధి, హాజరు శాతం పెంపు, ఫలితాలు పెంపు, విద్యాకార్యక్రమాలు సమర్ధవంతంగా నిర్వహించేందుకు కృషి చేయనున్నట్లు చెప్పారు.ఈమె 2017 నవంబర్ నుండి 2019 అక్టోబర్ వరకు విద్యాశాఖాధికారిగా పనిచేశారు. వాసంతి జిల్లాకు రెండో సారి విద్యాధికారిగా విధులు నిర్వహింబోతున్నారు.

## ఏపిపిగా అజయ్ కుమార్



ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం : కొత్తగూడెం 3వ అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యుటర్‌గా కొట్టే అజయ్ కుమార్ బదిలీపై వచ్చారు. ఈ మేరుక ఆయన మంగళవారం పదవీబాధ్యతలు స్వీకరించారు. కొత్తగూడెం మొదటి, రెండో అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులకు నర్సింగోజు అనీల్ కుమార్ ఏపిపి బాధ్యతలు స్వీకరించిన విషయం విధితమే.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం



ప్రజాపక్షం/కూసుమంచి: కూసుమంచి మండలం ఎర్రగడ్డతండా గ్రామ పంచాయితీలో తెలంగాణ రాష్ట ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సర్పంచ్ జర్పుల అనసూర్య, శ్రీనివాస్ నాయక్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి బోడ రమేష్, వైస్ ప్రెసిడెంట్ కొడవత్ హరిబాబు, వార్డు సభ్యులు పానుగోతు సౌందర్య, జర్పుల పద్మ, బానోతు అచ్చమ్మ, బానోతు నాగమణి, కొడవత్ మోతిలాల్, బానోతు శ్రీరామ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు బానోతు రాములు నాయక్, జర్పుల తావురియా నాయక్, మాలోతు మంగ్య నాయక్, బానోతు భోజ్య నాయక్, ఫీల్డ్ ఆఫీసర్, పంచాయితీ సిబ్బంది పానుగోతు ఉపేందర్, కొడవత్ కిషన్, బానోతు కిరణ్, గ్రామ పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, గ్రామ యువకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### క్యాంపు కార్యాలయంలో...



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కూసుమంచిలో ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. నేలకొండపల్లి మార్కెట్ కమిటీ ఛైర్మన్ వెన్నపూసల సీతారాములు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, తెలంగాణ సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం, ప్రజా ఆకాంక్షల సాధనకు కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు. ఈకార్యక్రమంలో క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు, సీడీసీ ఛైర్మన్, సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, జిల్లా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తెలంగాణ తల్లి సేవలను స్మరించుకున్నారు.


## శేషగిరి నగర్‌లో ఘనంగా ముగిసిన భరోసా క్యాంప్

### ఎస్ఐఆర్ మ్యాపింగ్, బీఎల్ఓలు, ఆశా వర్కర్లకు గొడుగుల పంపిణీ



ప్రజాపక్షం/మణుగూరు: భరోసా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో శేషగిరి నగర్‌లో ఏర్పాటు చేసిన భరోసా క్యాంప్ ఎస్ఐఆర్ మ్యాపింగ్ కార్యక్రమం సోమవారం అత్యంత విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి భరోసా వెల్ఫేర్ సొసైటీ ప్రెసిడెంట్ మహమ్మద్ అమీనుద్దీన్ విచ్చేసి మాట్లాడారు. సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ముఖ్యంగా మ్యాపింగ్ వంటి కార్యక్రమాలు స్థానిక ప్రజలకు ఎంతో మేలు చేకూరుస్తాయని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని భరోసా వెల్ఫేర్ సొసైటీ ఆర్గనైజింగ్ మెంబర్ లీల ఎంతో చక్కగా నిర్వహించారు. ఈ సందర్భంగా శేషగిరి నగర్ పరిధిలోని బీఎల్ఓలకు (బూత్ లెవెల్ ఆఫీసర్స్), ఆశా వర్కర్లకు సొసైటీ తరపున గొడుగులను పంపిణీ చేశారు. ఎస్ఐఆర్ మ్యాపింగ్‌లో భరోసా టీమ్ అందించిన విశేష సేవలను, వారి సహాయ సహకారాలను శేషగిరి నగర్ ప్రజలతో పాటు బీఎల్ఓలు ముక్తకంఠంతో అభినందించారు. సమాజ హితం కోరి భరోసా వెల్ఫేర్ సొసైటీ చేస్తున్న ఇలాంటి కార్యక్రమాలు ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నాయని వారు కొనియాడారు. ఈ విజయవంతమైన కార్యక్రమంలో సొసైటీ సభ్యులు ఆరిఫ్, రంగ, మోయిన్, లక్ష్మణ్, యాకూబ్, ఇస్మాయిల్‌తో పాటు శేషగిరి నగర్ ప్రజలు, స్థానిక నాయకులు మరియు భరోసా బృందం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వైరా నియోజకవర్గంలో పెరుగుతున్న ఆశావహులు..!






**-గులాబి బాస్ ఆశీస్సులు ఎవరికో..**
**-అయోమయంలో పార్టీ శ్రేణులు**

ప్రజాపక్షం/వైరా: వైరా నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీలో ఆశావాహులు పెరుగుతూ ఉన్నారు. వైరా నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ మరణం తర్వాత నియోజకవర్గంలో పార్టీ ఇంచార్జిని నేటికి నియమించలేదు. బిఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేసేందుకు ఆశావాహుల సంఖ్య పెరుగుతూనే ఉంది. ఇప్పటికే నలుగురు పేర్లు నియోజకవర్గంలో వినిపించడంతో పాటు పర్యటన సైతం చేస్తున్నారు. దీంతో బిఆర్ఎస్ శ్రేణులు నాయకులు కార్యకర్తలు అయోమయంలో ఉన్నారు. ఎవరితో తిరగాలి, ఎవరి వెంట తిరగాలి, ఎవరితో తిరిగితే ఎవరికి ఏమి నష్టం వాటిల్లుతుందో అని మనోవేదనకు గురవుతున్నారు. చివరకు అధిష్టానం టిక్కెట్ ఎవరికిస్తుందో వారితో ప్రయాణం చేయడానికి ఇబ్బందులు ఉంటాయని ఆందోళనలో ఉన్నారు. పార్టీ అధినాయకత్వం ఆశీస్సులు ఎవరికి ఉంటాయో అనేది కూడా ఇప్పుడు ప్రచారం జరుగుతుంది. ఇప్పటికే మాజీ శాసనసభ్యురాలు బానోతు చంద్రావతి, బానోతు మనీషా లక్ష్మి, లకావత్ గిరిబాబు, బాదావత్ బాలాజి, నియోజకవర్గంలో టిఆర్ఎస్ టికెట్‌ను ఆశిస్తున్నారు. ఎవరికి వారే వారి ప్రయత్నాలను ప్రారంభించారు. మాజీ శాసనసభ్యులు బానోతు చంద్రావతి నియోజకవర్గంలో తనకున్న సంబంధాలతో పార్టీ ఆశీస్సులు తనకే ఉంటాయని పర్యటన కొనసాగిస్తున్నారు. బానోతు మదన్‌లాల్ కూతురు బానోత్ మనీషా లక్ష్మి నియోజకవర్గంలో పర్యటన చేస్తున్నారు. బిఆర్ఎస్ రాజకీయ పెద్దలతో పాటు మదన్‌లాల్ అనుచరులు పార్టీ నాయకత్వం అండగా ఉంటారు అనే ధైర్యంతో ఆమె పర్యటన కొనసాగిస్తున్నారు. లకావత్ గిరిబాబు బిఆర్ఎస్ పార్టీ పెద్దలతో ఉన్న సంబంధాలు దృష్టిలో పెట్టుకొని తరచుగా నియోజకవర్గంలో పర్యటన కొనసాగిస్తున్నారు. ఏన్కూరు మాజీ జెడ్పిటిసి భర్త బాదావత్ బాలాజి తన ప్రయత్నాలను ముమ్మరం చేశారు. ఏన్కూరు, జూలురుపాడు మండలాల్లో బాలాజి నాయక్ తన అనుచరులతో సమావేశాలు నిర్వహిస్తూ నియోజకవర్గంలో ముఖ్య నేతలను కలుసుకుంటున్నారు. నలుగురు నియోజకవర్గ పర్యటనలతో బిఆర్ఎస్ శ్రేణులు అయోమయానికి గురవుతున్నారు. ఎవరితో తిరిగితే ఎలాంటి నష్టం జరిగిందో రేపు ఎవరికి టికెట్ వస్తుందో అని చర్చించుకుంటున్నారు. మరోపక్క పలువురు పోలీస్ అధికారులు కూడా వైరా నియోజకవర్గంలో దృష్టి పెట్టినట్టు తెలుస్తుంది. అందులో కొంత మంది రిటైర్డ్ ఐపిఎస్‌లు ఉన్నట్లు సమాచారం. ఏది ఏమైనా నియోజకవర్గంలో బిఆర్ఎస్ ఆశావాహుల సంఖ్య రోజురోజుకు పెరిగిపోతుంది.

## సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవం



ప్రజాపక్షం/మణుగూరు: ఎందరో త్యాగధనుల పోరాట ఫలితంగా నేడు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం జరిగిందని, సకల జనులు పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించుకోవాలని, దీనిని ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్ పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం ను మంగళవారం సిపిఐ పార్టీ కార్యాలయం లో జాతీయ జెండాను సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు మంగి వీరయ్య చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుగ్యాల సుధాకర్ మాట్లాడుతూ ఆనాడు ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో వివక్ష చూపిందని, నీళ్ళు నిధులు నియామకాలు ఇవ్వకుండా వెనుకబాటు గురి చేసిందని,1969 లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేయాలని ఆనాడు వేలాదిమంది విద్యార్థులు ఉద్యమం ప్రారంభమై, అనేకమంది ఉద్యమాలతో ప్రాణాలు కోల్పోయారని, కొందరు స్వార్థపరులు తమ రాజకీయ ప్రయోజనాల కోసం ఉద్యమాన్ని తాకట్టు పెట్టారన్నారు. మలి దశ జరిగిన ఉద్యమంలో విద్యార్థులు కీలకపాత్ర పోషించి పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించారని, ఉవ్వెత్తున సాగిన ఉద్యమంలో సకల జనులు, అన్ని వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు పోరాటాలు కొనసాగించారని తెలంగాణ రాష్ట్ర సాధన కోసం వందలాదిమంది తమ ప్రాణాలు సైతం కోల్పోయారని, అనేకమంది ఉద్యమ బాట పట్టి పోరాటం కొనసాగించారన్నారు. సిపిఐ పార్టీ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు కొనసాగించామన్నారు. జాతీయ పార్టీ అయి కూడా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తీర్మానం చేసి, ప్రత్యక్ష ఆందోళనలు కొనసాగించామన్నారు. రాష్ట్రం ఆవిర్భవించి 13 సంవత్సరాలైనా అమరులైనటువంటి కుటుంబాలను గుర్తించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని, కనీసం ఉద్యమకారులను గుర్తిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఒక కమిటీ వేసిందని, ఆ కమిటీ ఇప్పటికైనా ఉద్యమకారులను గుర్తించి, అమరుల వీరుల కుటుంబాలను ఆదుకోవాలని, నిరుద్యోగ యువత కోసం సడలింపు ఇవ్వాలని (వయోపరిమితి పెంచాలని), తెలంగాణ ప్రభుత్వం ఉద్యమకారులకు ఎన్నికల ముందు ఇచ్చినటువంటి హామీ అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జక్కుల రాజబాబు హాజరై మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి వారిని ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు ఎస్కే సర్వర్, మంగి వీరయ్య, పట్టణ సహాయ కార్యదర్శి తోట రమేష్, ఏఐటీయూసీ మణుగూరు మండల అధ్యక్ష కార్యదర్శులు రాయల భిక్షం, గడ్డం వెంకటేశ్వర్లు, ఏఐటియుసి కోశాధికారి కొత్తపల్లి సీతారాములు, గుంటక రంజిత్, ఆధర్ల రాములు, భీమరాజు కృష్ణ, కన్నెబోయిన ప్రసాద్, లక్ష్మయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం



ప్రజాపక్షం/వైరా: తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని వైరా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం నందు బాణాల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను సీనియర్ రాజకీయ నాయకులు, వర్తక సంఘం రాష్ట్ర నాయకులు వనమా విశ్వేశ్వరరావు, మాజీ ఎంపిపి కట్టా కృష్ణార్జున్‌రావుతో కలిసి ఎగరవేశారు. అనంతరం బాణాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎన్నో అవమానాలు, అవహేళనలు, కుట్రలు చేసినా కూడా మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఒక్కడే ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఉద్యమ జ్వాలగా మారి లక్షల మందిని పోరాట సైన్యంగా తీర్చిదిద్ది తెలంగాణ స్వప్నాన్ని సాకారం చేశారని, అప్పటి లక్ష్యం రాష్ట్ర సాధన...ఇప్పటి లక్ష్యం తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడటం అని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఎంతోమంది ప్రాణాలను సైతం లెక్కచేయకుండా తెలంగాణ ఉద్యమంలో కెసిఆర్ కఠోర దీక్షలో భాగస్వాములయ్యారని అన్నారు. కేంద్రం దిగివచ్చి తెలంగాణ ఏర్పాటు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దొంతెబోయిన వెంకటేశ్వర్లు, డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి, మద్దెల రవి, మాదినేని దుర్గాప్రసాద్, షేక్ లాల్‌మహ్మద్, కామినేని శ్రీనివాసరావు, అప్పం సురేష్, సక్కుబాయి, దారెల్లి పవిత్రకుమారి, ఏదునూరి శ్రీనివాసరావు, బట్టా భద్రయ్య, వజినేపల్లి చక్రవర్తి, మరికంటి శివ, నూకల ప్రసాద్, కందుల ఓంకార్, నూకల వాసు, మిట్టపల్లి కిరణ్‌కుమార్, పారుపల్లి నాగం, కోసూరి రామకృష్ణ, తిరుపతి శ్రీను, అయినాల కనకరత్నం, బండారు శ్రీను, దాసరి శ్రీనివాసరావు, మడుపల్లి కృష్ణ, వేముల రవి, నల్లగొండ నాని, నల్లమోతు లక్ష్మీనారాయణ, మన్నెం సత్యానందం, మాదినేని లక్ష్మణ్, దొంతెబోయిన చింతయ్య, మాచర్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## అమరుల ఆశయసాధన కోసం ఉద్యమిద్దాం

- ప్రజా సంక్షేమం హక్కుల పరిరక్షణ కోసమే సిపిఐ నిరంతర పోరాటం
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా
- సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు




ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం : తెలంగాణ సాయుధ, స్వరాష్ట్ర పోరాటంలో కమ్యూనిస్టుల పాత్ర అనన్యమని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ ఉత్సవాలు సిపిఐ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్థానిక శేషగిరి భవన్‌లో మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాషా జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం తెలంగాణ సాయుధ పోరాటం, స్వరాష్ట్ర పోరాటంలో ప్రాణాలు అర్పించిన అమరవీరులకు నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా సాగిన వీరోచిత తెలంగాణ సాయుధపోరాటం చరిత్రను నేడు ప్రతొక్కరూ స్మరించుకోవాలన్నారు. అమరు వీరుల త్యాగాలపై నేటి తెలంగాణ ఆవిర్భావం జరిగిందని, మలిదశ స్వరాష్ట్ర సాధన పోరాటంలో కమ్యూనిస్టుల పాత్ర చిరస్మరణీయమని ఉమ్మడి రాష్ట్రంలో ప్రజల గొంతుకగా నిలిచామన్నారు. అమరుల ఆశయాల సాధన కోసం ప్రజా సంఘాలు ఐక్యమంగా ఉద్యమంచాలని, ప్రజా సంక్షేమం, హక్కుల రక్షణ కోసమే సిపిఐ నిరంతరం పోరాటాలు సాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాస రావు, కంచర్ల జమలయ్య, కందుల భాస్కర్, ఎస్కే ఫహీమ్, జిల్లా సమితి సభ్యులు కొమారి హన్మంతరావు, నేరెళ్ల రమేష్, కె రత్నకుమారి, మునిగడప పద్మ, మునిగడప వెంకటేశ్వర్లు, జక్కుల రాములు, నాయకులు, కార్పొరేటర్లు ఎండి యూసఫ్, షాహీన్, ధనలక్ష్మి ,శాంతిప్రియ, ఎం హరిత, నామా కీర్తి, పడాల ఆకాంక్ష, అన్నపూర్ణ, శ్యామల, బోయిన విజయ్, బండి నర్సింహా, దాసరి శ్రీనివాస్, కూరపాటి సుధాకర్, దుర్గా, సత్యనారాయణ చారి, గడ్డం ప్రభాకర్, కైసర్, రాకేష్, ఖయ్యూమ్, జహీర్, సతీష్, భవానిప్రసాద్, భూక్యా శ్రీను, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో :

ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ తొలిదశ, మలిదశ స్వరాష్ట్ర సాధన ఉద్యమంలో, సాయుధ పోరాటంలో కమ్యూనిస్టుల పాత్ర చిరస్మరణీయం అన్నారు. తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చాల్సిన బాధ్యత పాలకులపై ఉందన్నారు. ప్రజా సంక్షేమ అభివృద్ధి కోసం స్థానిక శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు చేస్తున్న కృషికి ప్రతీ ఒక్కరూ సహకరించాలన్నారు.

## జిల్లాలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

- జాతీయ జెండాలు ఎగురవేసిన కలెక్టర్, ఎస్పి




ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం : జిల్లాలోని పలు చోట్ల తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళవారం ఐడిఓసిలో కలెక్టర్ జాతీయ జెండా ఎకురవేసి తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాలలు సమర్పించి అమరులకు జోహార్లు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న తెలంగాణలో ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని సూచించారు. సమస్యల పరిష్కారం కోసం వినతులు సమర్పించే వారి సమస్యల పరిష్కారం కోసం అధికారులు కృషి చేయాలని, ప్రజాపాలనపై ప్రజల్లో మరింత నమ్మకం కలిగేలా నడుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాలరావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందనతో పాటు పలు శాఖల అధికారులు, ఇబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**ఎస్పి కార్యాలయంలో :** ఎస్పి కార్యాలయంలో సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ రోహిత్ రాజ్ జాతీయ జెండాను ఎగురవేసి అమరులకు జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమం ఎందరో త్యాగాల ద్వారా వచ్చిందని, ఆ త్యాగమూర్తులను స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసు శాఖ నిత్యం కృషి చేస్తోందని, మాదక ద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అహర్నిశలు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు. అదే విధంగా కార్పొరేషన్, సింగరేణి సంస్థలో రాష్ట్ర ఆవిర్భావవేడుకలు జరిగాయి. దీంతో పలు ప్రైవేటు కార్యాలయాలు, వ్యాపార సముదాయాలు, విద్యాలయాల్లో వేడుకలు నిర్వహించారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



ప్రజాపక్షం/జూలూరుపాడు: తెలంగాణా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండల వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జూలూరుపాడు మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు యల్లంకి సత్యనారాయణ ఇంటి వద్ద బీఆర్ఎస్ పార్టీ జూలూరుపాడు మండల అధ్యక్షులు చాపలమడుగు రామ్మూర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో బీఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు యల్లంకి సత్యనారాయణ, బీఆర్ఎస్ పార్టీ నాయకులు యదలపల్లి వీరభద్రం జాతీయ జెండా మరియు బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు పాల్గొని మాట్లాడుతూ. ఉద్యమ తెలంగాణ. ఉజ్వల తెలంగాణగా రాష్ట్రం రూపుదిద్దుకుందని, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) నాయకత్వంలో మౌలిక సదుపాయాలు, సంక్షేమ పథకాలు, పరిపాలనా రంగాల్లో కొత్త రాష్ట్రం విశేష పురోగతి సాధించిందని ఆయన అన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కీలక పాత్ర పోషించిందని, రాష్ట్ర అభివృద్ధి దేశానికి ఆదర్శంగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దుద్దుకూరి నాగేశ్వరరావు, భూక్యా సేవా, భూక్యా జోహార్ లాల్, యల్లంకి సత్యనారాయణ (వైఎస్ఆర్), సాయిన్ని హరీష్, తాళ్లూరి రామారావు, పురస్తపురవు రామకృష్ణ, బండారి వెంకయ్య, లేళ్ల సీతయ్య, ధర్మరాజుల నరసింహారావు, నిమ్మటూరి కనకయ్య, పొన్నెబోయిన పుల్లయ్య నూతి నరసింహారావు, బానోత్ హనుమంతరావు, ఈసం వెంకటేశ్వర్లు, మోదుగు నరసింహారావు, పోతురాజు కృష్ణ, ఉప సర్పంచులు బాదావత్ నరేష్ నూనావత్ నవీన్ కుంజా రవి, తదితరులు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు



ప్రజాపక్షం/బూర్గంపాడు: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని బూర్గంపాడు మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. తెలంగాణ ఉద్యమకారుల పినపాక నియోజకవర్గ ఇన్‌చార్జి పొడియం నరేందర్ కుమార్ ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా తహసీల్దార్ కేఆర్‌కే ప్రసాద్, ఎంపీడీవో జమలారెడ్డి, ప్రత్యేక అధికారి రవీంద్రనాథ్ ఠాగూర్, పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ మేడ ప్రసాద్‌లను శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు నల్లమోతు సురేష్, తోడేటి సత్యనారాయణ, బాగి వెంకట్రావు, భూపెల్లి నరసింహారావు, పారుపల్లి శ్రీనివాసరావు, దాసరి సాంబయ్య, రవికుమార్, కొక్కొండ ప్రసాద్, బాసిబోయిన మోహనరావు, బీరెల్లి దుర్గారావు, శనగ పుల్లయ్య, బొర్రా రాఘవులు, ఈశ్వరయ్య, సయ్యద్ అబ్దుల్ అలీ, సయ్యద్ కరీం, గంటా నర్సింహారావు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



ప్రజాపక్షం/అశ్వాపురం: అశ్వాపురం మండల వ్యాప్తంగా 13వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, రాజకీయ పార్టీల కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ తల్లి చిత్రపటానికి నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరుల త్యాగాలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రసంగించారు. తెలంగాణ ఏర్పాటుతో సాధించిన ప్రగతిని వివరించారు. తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి పథకంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. మండలం అంతటా పండుగ వాతావరణం నెలకొంది. ఈకార్యక్రమాల్లో ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సుబ్బారావుకు ఉత్తమ సేవా అవార్డు



ప్రజాపక్షం/అశ్వాపురం: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని తమ తమ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన ఉద్యోగులకు ఉత్తమ సేవా అవార్డులు ప్రదానం చేశారు. ఈసందర్భంగా అశ్వాపురం మండలంలోని రామచంద్రాపురం విద్యుత్ కేంద్రంలో ఏఎల్ఎంగా విధులు నిర్వహిస్తున్న సుబ్బారావు ఉత్తమ సేవలకు గాను అవార్డు అందుకున్నారు. తెలంగాణ ఎన్‌పిడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును స్వీకరించారు. విద్యుత్ శాఖలో లైన్‌మన్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తూ వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించడం, విధుల్లో అంకితభావంతో పని చేయడం వల్ల ఈ గుర్తింపు లభించినట్లు అధికారులు తెలిపారు. అవార్డు అందుకున్న సుబ్బారావును అశ్వాపురం విద్యుత్ శాఖ సబ్ ఇంజనీర్ మణిదీప్, సహోద్యోగులు, మండల ప్రజలు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవం



ప్రజాపక్షం/కారేపల్లి: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సింగరేణి మండలంలోని పలు గ్రామ పంచాయితీల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచులు బానోత్ హిరాలాల్, కిషోర్, వరలక్ష్మి రాజు, హేమలత బాలాజీ, రాఘవులు, బానోత్ రాందాస్, దండు ప్రవీణ్, పద్మావతి బాలు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి అమరవీరులకు నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం దశాబ్దాల పోరాటం, వేలాది మంది అమరవీరుల త్యాగాల ఫలితంగా 2014 జూన్ 2న ఆవిర్భవించిందన్నారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేసి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈకార్యక్రమంలో గ్రామ పంచాయితీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వరదల సన్నద్ధతపై మండల స్థాయి సమీక్ష సమావేశం

ప్రజాపక్షం/కూసుమంచి: వర్షాకాలంలో పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనేందుకు చేపట్టాల్సిన ముందస్తు చర్యలపై కూసుమంచి ఎంపీడీవో కార్యాలయంలో మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తహసీల్దార్ జి సైదులు, ఎంపీడీవో జస్వంత్ కుమార్, మండల పంచాయితీ అధికారి రాజారావు అధ్యక్షత వహించారు. గ్రామాల్లో డ్రైనేజీల శుభ్రత, తాగునీటి వసతులు, సహాయక చర్యలు, వరదల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు, ప్రజాప్రతినిధులకు సూచనలు చేశారు. ఈసమావేశంలో కూసుమంచి మండల సర్పంచులు, గ్రామ పంచాయితీ కార్యదర్శులు, మండల స్థాయి అధికారులు పాల్గొని గ్రామాల వారీగా వరద సన్నద్ధత చర్యలను సమీక్షించారు. ప్రజల ప్రాణ, ఆస్తి నష్టాలు జగరకుండాఅన్నిశాఖల సమన్వయంతో పనిచేయాలని అధికారులు సూచించారు.

# పుచ్చకాయల శ్రీనివాసరావు సేవలు చిరస్మరణీయం

- సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్
- గూడూరుపాడులో ఘనంగా 20వ వర్ధంతి





ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ : సీపీఐ సీనియర్ నాయకుడు,గ్రామ మాజీ సర్పంచ్ అమరజీవి కామ్రేడ్ పుచ్చకాయల శ్రీనివాసరావు సేవలు చిరస్మరణీయం అని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ అన్నారు. మంగళవారం ఖమ్మంరూరల్ మండలం గూడూరుపాడు గ్రామంలోని ఆయన స్మారకస్థూపం వద్ద 20వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత సిపిఐ జిల్లా కార్యదర్శితో పాటు ఆయన తనయులు పుచ్చకాయల కమలాకర్, ప్రభాకర్ స్మారక స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసి సమావేశంలో ఆయన మాట్లాడుతూ...పుచ్చకాయల శ్రీనివాసరావు ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా జీవితాంతం పోరాడిన నిబద్ధత కలిగిన కమ్యూనిస్టు నాయకుడని కొనియాడారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతులు, కూలీలు, పేదలు ఎదుర్కొనే సమస్యలపై నిరంతరం ఉద్యమాలు నిర్వహిస్తూ ప్రజా ప్రయోజనాల కోసం అహర్నిశలు శ్రమించారని గుర్తు చేశారు. గ్రామ అభివృద్ధి, సామాజిక సమానత్వం, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం ఆయన చేసిన కృషి తరతరాలకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. సర్పంచ్‌గా బాధ్యతలు నిర్వహించిన సమయంలో గ్రామ అభివృద్ధికి విశేష కృషి చేసి ప్రజల మన్ననలు పొందారని తెలిపారు. ఈ సందర్భంలో ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడంలో ఎప్పుడూ ముందుడేవారని, పార్టీ బలోపేతం కోసం కూడా విశేషంగా కృషి చేశారని అన్నారు. ప్రజలతో మమేకమై వారి కష్టసుఖాల్లో భాగస్వామ్యం కావడం ఆయన వ్యక్తిత్వానికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో శ్రీనివాసరావు ఆశయాలు, విలువలు మరింత అవసరమని, యువత ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ప్రజాసేవకు అంకితమవ్వాలని పిలుపునిచ్చారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు స్మారక స్థూపానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు సిద్దినేని కర్ణకుమార్, సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, మండల సమితి సభ్యుడు రామ్మూర్తి, గ్రామ కార్యదర్శి బండి సాయిరాం, సహాయకార్యదర్శి దాసరి పున్నయ్య, గ్రామ నాయకులు ఎర్రబోయిన వెంకట నరసయ్య, పోదేటి అంజయ్య, కరణం పెద్ద ఉపేందర్, బండి మాధవరావు, ఎర్రబోయిన మధు, అద్దంకి భాస్కర్, చల్లా నాగరాజు, సిద్దినేని శేఖర్, శీలం నాగార్జున, వెలుతురు పున్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియాగాంధీ

ఎమ్మెల్యే రాందాస్‌నాయక్



ప్రజాపక్షం/వైరా: తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన శాసనసభ్యులు మాలోత్ రాందాస్‌నాయక్ మాట్లాడుతూ నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేర్చుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన సోనియాగాంధికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గత పదేళ్ల పాలనలో రాష్ట్రం అప్పుల ఊబిలో చిక్కుకుపోయిందని, తెలంగాణ ప్రజలు మార్పును కోరుకుంటూ కాంగ్రెస్ పార్టీకి అధికారం అప్పగించారని పేర్కొన్నారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ తెలంగాణను దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి, వైరా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏదునూరి సీతారాములు, మున్సిపల్ చైర్మన్ కాపా చంద్రకళ, కాపా మురళీకృష్ణ, రాంపూడి రోశయ్య, పమ్మి అశోక్, దొడ్డా పుల్లయ్య, ఫణితి శ్రీనివాసరావు, సూతకాని జైపాల్, పాలేటి నర్సింహారావు, కన్నెగంటి నగేష్, బిడికె.రత్నం, మిట్టపల్లి శ్రీను, పెద్దప్రోలు లక్ష్మయ్య, వీరంశెట్టి సీతారాములు, దార్న రాజశేఖర్, మిట్టపల్లి నాగి, గరిదేపల్లి వెంకటేశ్వర్లు, వైరా పురపాలక సంఘ కౌన్సిలర్లు శ్రీకాంత్, వేములశ్రావణి, గోరింట్ల శ్రీదేవి, రాచబంటి బలరామయ్య, సీతారాములు, బత్తుల శ్రీను, బండారు నాగరాజు, ఆది ఆనందరావు, గొల్లపూడి కృష్ణారావు, మోరంపూడి మధు, కొల్లి రమేష్, మల్లు రామకృష్ణ, నూతి వెంకటేశ్వర్లు, తేళ్ళూరి వీరయ్య, వేముల రత్నాకర్, ఏదునూరి శ్రీను(బుజ్జి), కంభంపాటి సత్యనారాయణ, పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# చెరువు మట్టితోలకాలకు అనుమతి ఇవ్వొద్దు

-అధికారుల అండదండలతోనే మట్టిమాఫియా
-ఉపాధిహామీ పనివద్ద ట్రాక్టర్లు ఏర్పాటు చేయాలి
-సిపిఐ మండల కార్యదర్శి గడల భాస్కర్‌రావు



ప్రజాపక్షం/కొణిజర్ల : ఉపాధిహామీ పనిపేరుతో రైతులు చెరువుమట్టిని తోలుకునేందుకు అధికారులు యంత్రాలకు అనుమతి ఇవ్వడంతో వందల ట్రాక్టర్ల చెరువుమట్టి యంత్రాలద్వారా రైతులు పొలాలకు రాత్రింబవళ్లు తోలుకుంటున్నారు. దీంతో ఉపాధిహామీ పనులు చేసే కూలీలవద్దకు ఒక్క ట్రాక్టర్‌కూడా రాకపోవడంతో గతరెండు రోజులుగా మండల పరిధిలోని తనికెళ్ల నర్సింహులు చెరువువద్ద 200 మంది కూలీలకు పైగా పనిలేక తిరిగి ఇంటికి వెళుతున్నారు. ఆగ్రహించిన కూలీలు మంగళవారం చెరువు పనివద్ద ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ ఆందోళన కార్యక్రమానికి తనికెళ్ల గ్రామ సర్పంచ్ గడల కళావతి, సిపిఐ మండల కార్యదర్శి గడల భాస్కర్‌రావు సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా గడల భాస్కర్‌రావు మాట్లాడుతు కూలీలకు ప్రభుత్వమే పనిదినాలు కల్పించాలని కమ్యూనిస్టులు అప్పుడున్న ప్రభుత్వంతో కొట్లాడి ఉపాధిహామి పథకాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. దీని వలన వందరోజులు పనిదినాలు కూలీలకు దొరుకుతున్నాయని కాని కొంతమంది అధికారులు రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి అడ్డగోలుగా యంత్రాలకు అనుమతులు ఇవ్వడంతో ఒక్కో ట్రాక్టర్ మట్టిని సుమారు రు 600 విక్రయించాల్సిన మట్టిని సుమారు 900 నుంచి వెయ్యి రూపాయలకు ధరనిర్ణయించి రైతుల పొలాలకు తోలుతున్నారని అన్నారు. అదికూడా ఒక్కో ఎకరానికి సుమారు 40 నుంచి 50 ట్రాక్టర్లు తోలుకోవాల్సి ఉండగా భూమిని చదునుచేసుకునేందుకు గాను వందల ట్రాక్టర్ల మట్టిని ఒక్కరైతుకే రాత్రింబవళ్లు తోలుతుండటంతో ట్రాక్టర్ యజమానులు ఉపాధిహామి పథకం పనివద్దకు ట్రాక్టర్లను ఏర్పాటుచేయకపోవడంతో గత రెండురోజులుగా కూలీలు ఖాళీగా ఉండి తిరిగి ఇంటికి వెళుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కూలీల ఆందోళన కార్యక్రమాన్ని నీటిపారుదల శాఖ డీఈ శిల్పకు ఫోన్ వీడియోకాల్‌ద్వారా చూపించి కూలీల పొట్టగొట్టవద్దన్నారు. కొద్దితోలకాలకు అనుమతి తీసుకున్నారని కొద్దికొద్దిగానే తోలుతున్నారనే విషయాన్ని చెప్పబోయారు. కూలీలు ఆందోళనను ప్రత్యక్షంగా చూడటంతో ఇప్పటికిప్పుడే యంత్రాలతో చేసే పనిని నిలివేస్తామంటూ హామినిచ్చారు. దీంతో కూలీలు ఆందోళన కార్యక్రమాన్ని విరమించారు. ఈ కార్యక్రమంలో ఉపాధిహామీ కూలీలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం



ప్రజాపక్షం/కొణిజర్ల : ప్రతి సంవత్సరం జూన్ 2వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ ఆవిర్భావదినోత్సం కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా జరుపుతున్నారు. మంగళవారం తహాశీల్దార్ కార్యాలయంపై తహాశీల్దార్ అరుణ జెండా ఎగువేశారు. ఎంపిడిఓ కార్యాలయంపై ఎంపిఓ ఉపేందరయ్య జెండా ఎగురవేశారు. తహాశీల్దార్ అరుణ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కొణిజర్ల పంచాయతీ కార్యాలయంపై సర్పంచ్ గూదె పుష్పావతి, తనికెళ్ల, అమ్మపాలెం పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచ్‌లు గడల కళావతి, ఎస్‌కె పాషా జెండా ఎగురవేశారు. ప్రభుత్వ కార్యాలయాలు, ఆయా పంచాయతీ కార్యాలయాల్లో అధికారులు, సర్పంచ్‌లు జెండా ఎగురవేశారు. ఈకార్యక్రమంలో డిటి జి రాము, ఆర్‌ఐలు రమేష్, నరేష్, రెవిన్యూ, ఎంపిడిఓ కార్యాలయం సిబ్బంది. ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# వనమా విశ్వేశ్వరరావుకు సన్మానం



ప్రజాపక్షం/వైరా: తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమితులైన ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ నాయకులు మంగళవారం వైరాలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ జిల్లా నాయకులు కట్టా కృష్ణార్జునరావు మాట్లాడుతూ వనమా విశ్వేశ్వరరావు భవిష్యత్తులో మరెన్నో పదవులు చేపట్టి ప్రజలకు సేవలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బాణాల వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ దొంతెబోయిన వెంకటేశ్వర్లు, డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి, మద్దెల రవి, మాదినేని దుర్గాప్రసాద్, షేక్ లాల్‌మహ్మద్, కామినేని శ్రీనివాసరావు, అప్పం సురేష్, నక్కుబాయి, దారెల్లి పవిత్రకుమారి, ఏదునూరి శ్రీనివాసరావు, బట్టా భద్రయ్య, వజినేపల్లి చక్రవర్తి, మరికంటి శివ, నూకల ప్రసాద్, కందుల ఓంకార్, నూకల వాసు, మిట్టపల్లి కిరణ్ కుమార్, పారుపల్లి నాగం, కోసూరి రామకృష్ణ, తిరుపతి శ్రీను, అయినాల కనకరత్నం, బండారు శ్రీను, దాసరి శ్రీనివాసరావు, మదుపల్లి కృష్ణ, వేముల రవి, నల్లగొండ నాని, నల్లమోతు లక్ష్మీ నారాయణ, మన్నెం సత్యానందం, మాదినేని లక్ష్మణ్, దొంతెబోయిన చింతయ్య, మాచర్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# నూకల వాసుకు సన్మానం



ప్రజాపక్షం/వైరా: తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర రాజకీయ కమిటీ వైస్ చైర్మన్‌గా వైరాకి చెందిన నూకల వాసును నియమించడం జరిగింది. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు నూకల వాసును శాలువా కప్పి స్వీటు తినిపించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు కట్టా కృష్ణార్జునరావు, బాణాల వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ దొంతెబోయిన వెంకటేశ్వర్లు, డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి, మద్దెల రవి, మాదినేని దుర్గాప్రసాద్, షేక్ లాల్‌మహ్మద్, కామినేని శ్రీనివాసరావు, అప్పం సురేష్, నక్కుబాయి, దారెల్లి పవిత్ర కుమారి, ఏదునూరి శ్రీనివాసరావు, బట్టా భద్రయ్య, వజినేపల్లి చక్రవర్తి, మరికంటి శివ, నూకల ప్రసాద్, కందుల ఓంకార్, నూకల వాసు, మిట్టపల్లి కిరణ్‌కుమార్, పారుపల్లి నాగం, కోసూరి రామకృష్ణ, తిరుపతి శ్రీను, అయినాల కనకరత్నం, బండారు శ్రీను, దాసరి శ్రీనివాసరావు, మదుపల్లి కృష్ణ, వేముల రవి, నల్లగొండ నాని, నల్లమోతు లక్ష్మీ నారాయణ, మన్నెం సత్యానందం, మాదినేని లక్ష్మణ్, దొంతెబోయిన చింతయ్య, మాచర్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం



ప్రజాపక్షం/కల్లూరు: కల్లూరు మండల పరిధిలోని పలు గ్రామాలలో ప్రభుత్వ ప్రైవేటు సంస్థలలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం ను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. కల్లూరు పోలీస్ స్టేషన్లో ఎస్ఐ హరిత మున్సిపాలిటీలో ఛైర్మన్ మోహన్ నాయక్, మార్కెట్ కమిటీ లో భాగం నీరజాదేవి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో చంద్రశేఖర్, రైతు వేదికలో ఏవో రూప, ఐకెపి కార్యాలయంలో తహశీల్దార్ కార్యాలయంలో బ్రహ్మేశ్వరరావు, ఎన్ఎస్పి సర్కి ల్ కార్యాలయం ఐసిడిఎస్ కార్యాలయంలో నిర్మల జ్యోతి, ప్రభుత్వ వైద్యశాలలో నవ్య కాంత్, గురుకులంలో కనకదుర్గ, ప్రాంతీయ వైద్యశాలలో రమేష్, సబ్ కలెక్టర్ కార్యాలయంలో అజయ్ యాదవ్ ఈ కార్యక్రమంలో అధికారులు, అనధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో తెలంగాణ పోరాటంలో అసువులు బాసిన వారి కుటుంబాలు ప్రత్యేకత పోరాటం బలిదానం చేసిన వారికోసం నివాళులర్పించి ప్రత్యేకతను చాటారు.

# మున్సిపల్ ఛైర్‌పర్సన్ కాపా చంద్రకళను మర్యాదపూర్వకంగా కలిసిన కమీషనర్



ప్రజాపక్షం/వైరా: వైరా మున్సిపాలిటీకి నూతన కమీషర్‌గా రామచందర్‌రావు బాధ్యతలు చేపట్టిన అనంతరం మున్సిపల్ ఛైర్పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్‌పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ వార్డు కౌన్సిలర్‌తో కలిసి నూతన కమీషనర్ రామచందర్‌రావుని సన్మానించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ఛైర్‌పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ, కౌన్సిలర్లు మున్సిపల్ సిబ్బంది సహకారంతో వైరా మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.

# కెసిఆర్ పోరాట ఫలితమే తెలంగాణ



**-మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**
**-బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆవిర్భావ దినోత్సవం**



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** కేసిఆర్ పోరాట ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ తెలిపారు. కేసిఆర్ ఒక్కడిగా పిడికిలి బిగించి కోట్లాడి మందిని ఏకం చేసి తెలంగాణను సాధించారన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మంగళవారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జాతీయ జెండాను మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఆవిష్కరించారు. పార్టీ పతాకాన్ని మాజీ ఎంఎల్ఏ సండ్ర వెంకటవీరయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పువ్వాడ అజయ్‌కుమార్ మాట్లాడుతూ మలిదశ ఉద్యమానికి కేసిఆర్ పిడికిలి బిగించి గులాబీ జెండా ఎత్తారన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణను బంగారు తెలంగాణగా మార్చేందుకు కేసిఆర్‌తో కలిసి నడిచామన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను సాకారం చేసేందుకు పదవులను అనేక సార్లు కేసిఆర్ త్యాగం చేశారని, సబ్బండ వర్గాలు కేసిఆర్‌తో కలిసి నడిచి పోరాటంలో పాల్గొన్నారన్నారు. సమైక్య పాలకుల వల్ల తెలంగాణ అణిచివేతకు గురైందని ఖమ్మంలో తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి లేదని నాడు కేసిఆర్‌ను అరెస్టు చేసి ఖమ్మంకు తరలించారన్నారు. ఖమ్మం జైలులో, ప్రభుత్వ ఆసుపత్రిలో కేసిఆర్ ఉన్నప్పుడు ఆయనతో కలిసి ఖమ్మం జిల్లాలో ఉద్యమాన్ని నడిపించింది ఒకట్రెండు పార్టీలు మాత్రమేనన్నారు. 2009లో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమానికి భయపడి తెలంగాణ ప్రకటన చేసి మరల కుట్రలు పన్నారన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో ఉన్న తెలంగాణ వ్యతిరేక శక్తులు నాడు తెలంగాణను అణిచివేయాలని కుట్రలు చేశారన్నారు. రాష్ట్రం సాధించిన తర్వాత కేసిఆర్ రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపారన్నారు. నాడు మహారాష్ట్ర సిఎంతో చర్చించి తెలంగాణ కోసం కేసిఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేశారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై నేడు కాంగ్రెస్ విష ప్రచారం చేసి ప్రజలకు అన్యాయం చేస్తుందన్నారు. కేసిఆర్ పాలనలో, బిఆర్ఎస్ హయాంలో ఖమ్మం జిల్లాలో జరిగిన అభివృద్ధి గతంలో ఎప్పుడు జరగలేదన్నారు. తెలంగాణకు బిఆర్ఎస్ పార్టీ, కేసిఆర్ నాయకత్వం శ్రీరామ రక్ష అన్నారు. కేసిఆర్ హయాంలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని నాడు అసెంబ్లీలో తీర్మానం చేశారన్నారు. మరల వచ్చేది బిఆర్ఎస్ పాలనేనని కేసిఆర్ ముఖ్యమంత్రి అవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు డిసిసిబి మాజీ ఛైర్మన్ కూరాకుల నాగభూషనం, ఏఎంసి, సుడా మాజీ ఛైర్మన్లు గుండాల కృష్ణ, బచ్చు విజయ్‌కుమార్, పగడాల నాగరాజు, వీరునాయక్, బానోత్ మనీషా లక్ష్మి , గిరిబాబు, ఉద్యమ నాయకులు ఉప్పల వెంకటరమణ, బొమ్మెర రామ్మూర్తి, బిచ్చాల తిరుమలరావు, తాజుద్దీన్, మాజీ కార్పొరేటర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

**- ఐటిడిఏ పిఓ రాహుల్**
**- ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుక**





**ప్రజాపక్షం/భద్రాచలం :** గిరిజనలు సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇప్పటికే గిరిజన కుటుంబాల ఆర్థికాభివృద్ధి, సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చోస్తేందని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి బి రాహుల్ అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఐటిడిఏలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన జాతీయ జెండాను ఎగురవేసి అమరవీరుల నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా పిఓ మాట్లాడుతూ సుదీర్ఘ పోరాటాల అనంతరం ఏర్పాటైన తెలంగాణలో గిరిజనాభివృద్ధికి ప్రభుత్వం కృషి చోస్తోందని తెలిపారు. విద్యా,వైద్యం, వ్యవసాయం, మౌళిక వసతులు, సాగు,తాగనీరు, స్వయం ఉపాధి రంగాల్లో సర్వతోముఖాభివృద్ధి సాధిస్తున్నట్లు చెప్పారు. గిరిజన విద్యాలయాల ద్వారా విద్యార్థులకు మేళైన విద్యాబోధనతో పాటు గురుకులాల్లో నాణ్యమైన ఆహారాన్ని అందిస్తున్నట్లు చెప్పారు. జన జాగీదారీ అభియాన్ ద్వారా 131 గ్రామాల్లో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టిన మౌళిక వసతుల ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు, ప్రత్యేకగ్రాండ్లు ద్వారా గిరిజనులకు మేలు జరుగుతోందన్నారు. గిరిజన సంస్కృతి సంప్రదాయాలు కాలగర్భంలో కలిసి పోకుండా వాటిని కాపాడేందుకు గిరిజన మ్యూజియం ఏర్పాటు చేశామని, దేశవిదేశాల నుండి మంచి స్పందన లభిస్తోందన్నారు. ఆర్గానికి ఆహార పదార్థాలను, అటవీ ఉత్పత్తులను ప్రజలకు అందించేందుకు ఐటిడిఏ ద్వారా భద్రాద్రి గిరిజన మార్ట్ ఏర్పాటు చేశామని, మేలైన సరుకులు సరసమైన ధరలకు అందిస్తున్నామన్నారు. కోయ ఇలవేల్పులు పుస్తకాన్ని సిద్ధం చేసి మంత్రి సీతక్కతో ఆవిష్కరించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ జనరల్ డేవిడ్ రాజు, డిడి చందన, ఆర్‌సిఓ అరుణకుమారితో పాటు పలువురు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**తహశిల్దార్ కార్యాలయంలో :**

తహిశిల్దార్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావాన్ని పురస్కరించుకుని తహశిల్దార్ దనియాల వెంకటేశ్వర్లు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన అమరులకు నివాళ్లర్పించారు. అనంతరం దనియాల మాట్లాడుతూ ఎందరో యువకిషోరాలుస్వరాష్ట్ర సాధనకోసం తన విలువైన ప్రాణాలను అర్పించారని చెప్పారు. వారి త్యాగల పునాదులపై నేటి తెలంగాణ పరిడమిల్లుతోందని, ప్రజా సంక్షేమ, సుపరిపాలన దిశగా ప్రజా ప్రభుత్వం మందుకు సాగుతోందని, ప్రజలు రేషన్ కార్డులతో పాటు అనేక విలువైన పథకాలను అందుబాటులోనికి తెచ్చి మేలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు. అదే విధంగా సిఆర్ఓ కార్యాలయం, డిఎస్‌పి ఆఫీస్, పెన్షనర్స్ ఆఫీస్, ట్రాఫిక్ స్టేషన్, వివిధ విద్యాలయాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధిపతులు, ఉద్యోగులు, సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం

**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. మంగళవారం రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ పంచాయతీ కార్యాలయాలు, సొసైటీ కార్యాలయాలు, పాఠశాలల వద్ద జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడివో అశోక్‌కుమార్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్వేత, పోలీస్ స్టేషన్‌లో సిఐ ఉస్మాన్ షరీఫ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద జరిగిన వేడుకల్లో సర్పంచులు జాతీయ పతాకాలను ఎగురవేశారు. ఎంపిడివో కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ఎంపివో శ్రీనివాసరెడ్డి, ఏపివో పద్మయ్యనాయుడు, సూపరింటెండెంట్ సుధాకర్‌రెడ్డి, ఉద్యోగులు, సిబ్బంది, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# ఇసుక లారీని ఢీకొట్టిన కారు..దంపతులు మృతి





**ప్రజాపక్షం/మణుగూరుః** మణుగూరుకు చెందిన దంపతులు ఘోర రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషాద ఘటన సిద్దిపేట ప్రాంతంలో చోటుచేసుకుంది. మణుగూరులో రవి గ్రాఫిక్స్ నిర్వహిస్తున్న రవి, ఆయన భార్య సునీత ప్రయాణిస్తున్న కారు ముందున్న ఇసుక లారీని ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో రవి, సునీత అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం. కారులో ఉన్న వారి కుమారుడు, కోడలు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు, పోలీసులు సహాయక చర్యలు చేపట్టి గాయపడిన వారిని సమీప ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. మణుగూరులో సుపరిచితులైన రవి, సునీత మృతి వార్త తెలిసి కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. ఈ విషాద ఘటనతో మణుగూరు ప్రాంతంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ప్రమాదానికి గల పూర్తి కారణాలు ఇంకా తెలియరాలేదు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. గాయపడిన కుమారుడు, కోడలు చికిత్స పొందుతున్నట్లు సమాచారం. మృతుల కుటుంబానికి పలువురు ప్రముఖులు, స్థానికులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు.

# తాలిపేరులో మునిగి తండ్రీ కొడుకు మృతి



**ప్రజాపక్షం/చర్ల :** తాలిపేరు నదిలో చేపలవేటకు వెళ్లిన తండ్రి కొడుకులు నా నీటిలో పడి మృతి చెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. మొగళ్లపల్లి గ్రామానికి చెందిన రాముల సూర్యనారాయణ(38), అతని కుమారుడు దేవర్ష (8) దండిపేట గ్రామసమీపంలో గల తాలిపేరు నదిలో చేపల వేటకు వెళ్లారు. చేపలను వెంటాడే క్రమంలో తండ్రి కొడుకులు ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతి చెందారు. విషయం తెలుసుకున్న మొగళ్లపల్లి గ్రామస్తులు పెద్ద ఎత్తున వచ్చి గాలింపుచర్యలు చేపట్టారు. కొత్తి సమయం తర్వాత ఇరువురి మృతదేహాలు లభ్యంకావడంతో మృతదేహాలను చర్ల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఒకే రోజు తండ్రి, కొడుకు మృతి చెందడంతో ఆ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. భర్త సూర్యనారాయణ, కుమారు దేవర్ష ఒకే సాకి మృతి చెందడంతో సూర్యనారాయణ భార్య రాణి గుండెలవిసేలా రోదిస్తున్న తీరు పలువురుని కంటతడి పెట్టించింది. చర్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# బ్రిలియంట్ విద్యాసంస్థల్లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** స్థానిక బ్రిలియంట్ విద్యాసంస్థల్లో 13వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రిలియంట్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ బిఎన్ఆర్ మేధావుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడడం ప్రజల ఎన్నో దశాబ్దాల కల అని, 2014 జూన్ 2న ఆ కల సాకారమై దేశంలోని 29వ రాష్ట్రంగా తెలంగాణ అవతరించిందన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన వెనుక వేలాది మంది ఉద్యమకారుల పోరాటాలు, అమరవీరుల త్యాగాలు ఉన్నాయని పేర్కొన్నారు. జూన్ 2 అనేది క్యాలెండర్‌లోని ఒక తేదీ మాత్రమే కాదని, తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి, సుదీర్ఘ ఉద్యమానికి, సాంస్కృతిక గుర్తింపుకు ప్రతీక అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకోవడం అంటే రాష్ట్ర సాధన కోసం పోరాడిన మహానీయులను స్మరించుకోవడం, రాష్ట్ర విజయాలను గౌరవించడం, మన సాంస్కృతిక వారసత్వాన్ని భావితరాలకు చాటిచెప్పడమని అన్నారు. ప్రస్తుతం తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని, రానున్న రోజుల్లో దేశానికి ఆదర్శ రాష్ట్రంగా మారింత గుర్తింపు పొందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో హెడ్‌మిస్సెస్ స్వర్ణకుమారి, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు సామాజిక భద్రత కలిగించాలి



**ప్రజాపక్షం/మణుగూరుః** తెలంగాణ 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం నాడు ఐఎఫ్‌టీయూ అనుబంధ సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు తెలంగాణ పోరాట అమరవీరులకు ఘనంగా జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టీయూ మణుగూరు ఏరియా అధ్యక్షులు ఆంగోత్ మంగీలాల్ మాట్లాడుతూ రాష్ట్రం సాధించిన ప్రగతిలో అసంఘటిత రంగ కార్మికుల జీవన ప్రమాణాలు ఇంకా పూర్తిస్థాయిలో మారలేదు అన్నారు. కాంట్రాక్ట్ కార్మికులు, వ్యవసాయ కూలీలు, భవన నిర్మాణ కార్మికులు, వీధి వ్యాపారులు, గిరిజనులు నేటికీ ఆర్థిక అసమానతలు, సామాజిక భద్రత లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా ప్రభుత్వాలు, ప్రభుత్వ రంగ సంస్థలు అసంఘటిత కార్మికుల పట్ల చిత్తశుద్ధితో వ్యవహరించాలి అని మంగీలాల్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ కాంట్రాక్ట్ కార్మికులు కే. గురుమూర్తి, జి. నాగేశ్వరరావు, కే. వెంకటనారాయణ, కే. నాగేశ్వరరావు, ఎం. హౌసింగ్, ఎం. సాంబశివరావు, ఐ. గోపి, జి. సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమం, అభివృద్ధికి చర్యలు

**-కలెక్టరేట్‌లో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న అదనపు కలెక్టర్**







**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ప్రజల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటుందని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భావించిన తర్వాత అన్ని రంగాల్లో అద్భుతంగా ప్రగతి సాధిస్తుందన్నారు. తెలంగాణ అభివృద్ధిలో రాజకీయ నాయకత్వం ఆలోచనలు, కృషితో పాటు ఉద్యోగుల కృషి ఎంతో ఉందన్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను అధికారులు చిత్తశుద్ధితో అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, కలెక్టరేట్ ఏవో శ్రీనివాస్ పాల్గొన్నారు.

**కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో :**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా ఖమ్మం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ దివాకర టిఎస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు నందు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ దివాకర టిఎస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ప్రజలకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

**జిల్లా పరిషత్ కార్యాలయంలో :**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా జిల్లా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో జెడ్పిసిఈవో దీక్షారైనా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**కెఎంసి కార్యాలయంలో :**

ఖమ్మం నగర పాలక సంస్థ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అవతరణ దినోత్సవ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అమర వీరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పట్టా భూముల్లో రోడ్డు నిర్మాణం

**-న్యాయం చేయాలంటూ బాధితుల ఆవేదన**





**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** పట్టా భూముల్లో బలవంతంగా రోడ్డు నిర్మాణం చేస్తున్నారని తమకు న్యాయం చేయాలని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాత నక్షాలు, డొంక ఆనవాళ్లు ఉన్న మార్గంలో కాకుండా తమ వ్యవసాయ భూముల వైపు రోడ్డు నిర్మాణం చేపడుతున్నారని మంగళవారం బాధిత రైతులు ఆరోపించారు. బాధిత రైతులు రామకృష్ణ, వెంకన్న, సైదులు, మాలోత్ వెంకన్న, కుర్రా పద్మ, టి. శ్రీను, లింగన్న, బోయన ప్రభాకర్ తదితరులు మాట్లాడుతూ చింతగుర్తి గ్రామ పరిధిలో డొంక రోడ్డు నిర్మాణం పేరుతో తమ పట్టా భూముల్లో బలవంతంగా రోడ్లు వేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న, సన్నకారు రైతులైన తమకు అన్యాయం జరిగేలా రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు వారు వాపోయారు. చేల చుట్టూ ఉన్న ఫెన్సింగ్‌ను తొలగించి రోడ్డు నిర్మాణం చేపడుతున్నారన్నారు. రికార్డుల ప్రకారం ఉన్న డొంక రోడ్డు మార్గంలో కాకుండా తమ పట్టా భూములను ఆక్రమించే విధంగా రోడ్డు నిర్మాణం చేపట్టడం ఏమిటని వారు ప్రశ్నించారు. ఫెన్సింగ్ తొలగించ వద్దని తాము అడ్డుకున్న బలవంతంగా పక్కకు నెట్టారని వారు వాపోయారు. దీనికి సంబంధించి పోలీస్ స్టేషన్‌తో పాటు తహసీల్దార్ కార్యాలయంలో కూడా వినతి పత్రాలు సమర్పించినట్లు వారు తెలిపారు. తమ దగ్గర ఉన్న రికార్డులు, గతంలో ఉన్న డొంక మార్గాన్ని పరిశీలించి తమకు న్యాయం చేయాలని వారు కోరారు. అదేవిధంగా ఫెన్సింగ్‌ను ధ్వంసం చేసిన వారిపై చట్టపరమైన తగు చర్యలు తీసుకోవాలని బాధిత రైతులు అధికారులను వేడుకున్నారు. తమకు న్యాయం జరిగేలా ఉన్నతాధికారులు తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## జానయ్యకు కఠిన సేవా పతకం




**ప్రజాపక్షం/ ఖమ్మం :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఖమ్మం రూరల్ మండలం చిన్నతండా గ్రామానికి చెందిన బానోత్ జానయ్యకు కఠిన సేవా పతకం లభించింది. అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో విధులు నిర్వహించడంతో పాటు ఉగ్రవాద, నక్సలైట్ ప్రభావిత ప్రాంతాల్లో సేవలు అందించడం ద్వారా ఈ పతకాన్ని ఆయన పొందారు. 2014 బ్యాచ్‌కు చెందిన జానయ్య తొలుత అక్టోపస్‌లో ఐదేండ్ల పాటు సేవలు అందించారు. గ్రేహౌండ్స్‌లోనూ ఆయన విధులు నిర్వహించడంతో పాటు ఏజెన్సీ ప్రాంతాల్లో ఎక్కువగా పనిచేశారు. నిజాయితీ, క్రమశిక్షణ, అంకిత భావం కలిగిన జానయ్యకు ఈ పతకం రావడం పట్ల పలువురు అభినందనలు తెలియజేశారు. రానున్న కాలంలో జానయ్య మరిన్ని అవార్డులు సాధించాలని ఆకాంక్షించారు.

## పిజి కళాశాలలో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు



**ప్రజాపక్షం/ఖమ్మం టౌన్ :** జిల్లా కేంద్రంలోని కాకతీయ యునివర్శిటి పిజి కళాశాలలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రిన్సిపాల్ డాక్టర్ టి.గోపి జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. తెలంగాణ అభివృద్ధిలో యువత భాగస్వాములు కావాలన్నారు. అమరుల ఆశయాల ఆదర్శంగా రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపించడంలో విద్యావేత్తలు, విద్యార్థులే కీలకమన్నారు. ఈసందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## చింతల బయ్యారంలో వీధి దీపాల ఏర్పాటు



**ప్రజాపక్షం/పినపాక:** మండలంలోని పాతరెడ్డిపాలెం గ్రామ పంచాయితీ పరిధిలోని చింతలబయ్యారం గ్రామంలో సర్పంచ్ సాగబోయిన నాగకుమారి ఆధ్వర్యంలో మంగళవారం వీధి విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా సర్పంచ్ నాగకుమారి మాట్లాడుతూ జూన్ నెలలో వర్షాకాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో రాత్రి వేళల్లో గ్రామస్తులు ఇబ్బందులు పడకుండా ముందస్తు చర్యగా మరమ్మతులకు గురైన పాత దీపాల స్థానంలో కొత్త వీధి దీపాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని, గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్టు కూరాకుల గోపి మృతి

**-పలువురి సంతాపం**







**ప్రజాపక్షం/ ఖమ్మం :** సీనియర్ జర్నలిస్టు కూరాకుల గోపి (54) మంగళవారం గుండెపోటుతో మృతి చెందారు. కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న గోపి మంగళవారం ఉదయం తీవ్ర అస్వస్థతకు గురి కావడంతో ఖమ్మంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న సమయంలో గుండెపోటు రావడంతో ఆయన తుదిశ్వాస విడిచారు. గోపికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఆంధ్రజ్యోతి, సాక్షి సహ పలు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాల్లో గోపి వివిధ బాధ్యతల్లో పని చేశారు. ఖమ్మం ప్రెస్‌క్లబ్ బాధ్యులుగా సుదీర్ఘకాలం పని చేశారు. గోపి మరణ వార్త తెలిసిన వెంటనే పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు ఆసుపత్రికి చేరుకుని నివాళులర్పించారు. గోపితో తమకు ఉన్న అనుబంధాన్ని నెమరువేసుకున్నారు.

**గోపి మృతికి సిపిఐ నివాళి :**

సీనియర్ జర్నలిస్టు గోపి మృతిపట్ల సిపిఐ ఖమ్మం జిల్లా సమితి తీవ్ర సంతాపాన్ని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసింది. సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ గోపి పార్థివ దేహంపై అరుణ పతాకాన్ని ఉంచి నివాళులర్పించారు. గోపి కమ్యూనిస్టు పార్టీలో సుదీర్ఘం పని చేస్తున్నారని ఆయన ఆకస్మిక మరణం కమ్యూనిస్టు పార్టీ లోటన్నారు. గోపి తండ్రి కూరాకుల నర్సయ్య రజబ్ అలీ అనుచరునిగా, సిపిఐ నాయకునిగా 30 ఏళ్ల పాటు పాపటపల్లి గ్రామ సర్పంచ్‌గా పనిచేశారని సురేష్ తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు, సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంత రావు తదితరులు ఉన్నారు. జిల్లా కార్యవర్గ సభ్యులు యర్రాబాబు, పోటు కళావతి, సిపిఐ నాయకులు శాఖమూరి శ్రీనివాసరావు, బోడా వీరన్న, చింతల రమేష్ తదితరులు నివాళులర్పించారు.

**జర్నలిస్టు సంఘాల సంతాపం :**

కూరాకుల గోపి మృతిపట్ల ఖమ్మం జర్నలిస్టు సంఘాలు తీవ్ర సంతాపాన్ని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశాయి. టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణ, జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరరావు, నగర అధ్యక్షులు చెరుకుపల్లి శ్రీనివాస్, సీనియర్ నాయకులు వనం వెంకటేశ్వర్లు, పాపటపల్లిలో గోపి మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో ఐజెయు నాయకులు నలజాల వెంకట్రావు, కనకం సైదులు, ఎం. భూపాల్, మహేందర్, టిజెఎఫ్ నాయకులు చిర్రా రవి, రజనికాంత్, జగదీష్, విజేత, సీనియర్ జర్నలిస్టు ప్రసేన్, టియుడబ్ల్యూజెఎఫ్ నాయకులు ఖదీర్, శ్రీనివాసరెడ్డి, ఆవుల శ్రీను, సాగర్, గరిడేపల్లి వెంకటేశ్వర్లు, యాకేష్ తదితరులు ఉన్నారు. టియుడబ్ల్యూజెఎఫ్ అధ్యక్షులు రామకృష్ణ కూడా నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

**మంత్రుల సంతాపం :**

కూరాకుల గోపి మృతిపట్ల ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎంపి నామ నాగేశ్వరరావు, కాపు సంఘం జిల్లా నాయకులు తీవ్ర సంతాపాన్ని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.